# క్రైం కౌంటర్

website:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 03 సంచిక : 139 శుక్రవారం 27-02-2026 పేజీలు : 4 వెల : 2/-



క్రైం కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


# జూబ్లీహిల్స్‌లో ఘోర అగ్ని ప్రమాదం..




హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. రోడ్డు నంబర్ 36లోని మంగళగిరి బట్టల దుకాణంలో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. క్షణాల్లోనే మంటలు వ్యాపించి షోరూం పూర్తిగా దగ్ధమైంది. అయితే ప్రమాద సమయంలో సిబ్బంది ఎవరూ లేకపోవటంతో పెను ప్రమాదం తప్పింది. ప్రస్తుతం ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటల్ని అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో మరో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. జూబ్లీహిల్స్‌లో రోడ్ నంబర్ 36లో మంగళగౌరి బట్టల దుకాణంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. వేగంగా షోరూం మొత్తం మంటలు వ్యాపించి భారీగా మంటలు ఎగిసిపడుతుండటంతో ఆ ప్రాంతమంతా పొగలు వ్యాపించాయి. పక్కనే ఉన్న బిల్డింగ్‌లకు కూడా మంటలు వ్యాపిస్తున్నాయి. స్థానికుల సమాచారం మేరకు వెంటనే ఫైర్ సిబ్బందికి అక్కడకు చేరుకున్నారు. ప్రస్తుతం మంటల్ని అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. షోరూం ముందు ఏర్పాటు చేసిన టెంపుల్ సెట్‌లో ముందుగా మంటలు వచ్చినట్లు తెలిసింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇవాళ ఉదయం షోరూం తెరుస్తున్న సమయంలో అకస్మాత్తుగా నిప్పురవ్వలు చెలరేగి టెంపుల్ సెట్‌కు అంటుకున్నట్లు షోరూం సిబ్బంది తెలిపారు. టెంపుల్ సెట్ కొబ్బరి పీచు, ప్లాస్టిక్‌తో చేసింది కావటంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అనంతరం షోరూం లోపలికి కూడా మంటలు వ్యాపించి ఖరైదన బట్టలు కాలిబూడిదయ్యాయి. భవనం మొత్తం మంటలు, దట్టమైన పొగతో నిండిపోగా.. పక్క బిల్డింగ్‌లోని వాళ్లు భయాందోళనకు గురవుతున్నారు. మంటలు భారీగా ఎగిసి పడుతుండటంతో రోడ్డుపై నుండి వెళ్లే వాహనాలను ఎక్కడికక్కడ ఆగిపోవటంతో కాస్త ట్రాఫిక్ జాం ఏర్పడింది. అయితే ప్రమాదం జరిగిన సమయంలో షోరూంలో ఎవరూ లేరు. మంటలు వ్యాపించగానే సిబ్బంది అంతా బయటకు వచ్చేశారు. దీంతో ప్రాణ నష్టం తప్పింది. భారీగా ఆస్తి నష్టం మాత్రం జరిగిందని పోలీసులు చెబుతున్నారు. కాగా, హైదరాబాద్ నగరంలో వరుస అగ్ని ప్రమాదాలు కలవరపాటుకు గురిచేస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం నాంపల్లిలోని బచ్చాస్ ఫర్నీచర్ షోరూంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో మొత్తం ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత నాంపల్లిలోని ఎఫ్ఎస్ఎల్ కార్యాలయంలోనూ ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. ఈ ఘటనలో పోలీస్ శాఖకు చెందిన కీలక ఫైల్స్, డేటా అగ్నికి ఆహుతైంది. ప్రస్తుతం ఎండాకాలం సమీపిస్తుండటంతో అగ్ని ప్రమాదాలు జరిగి అవకాశం ఎక్కువగా ఉందని.. జాగ్రత్తలు తీసుకోవాలని ఫైర్ సెఫ్టీ అధికారులు సూచిస్తున్నారు.

## అకాలంగా మరణించిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక భరోసా.



పోలీస్ ఆరోగ్య భద్రత ఇన్స్యూరెన్స్ చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ నరసింహ.

క్రైం కౌంటర్ న్యూస్, సూర్యాపేట. ఫిబ్రవరి 26 ( గురునాథం జిల్లా బ్యూరో)

జిల్లా పోలీస్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన కృష్ణయ్య కుటుంబానికి ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆరోగ్య భద్రత ఇన్సూరెన్స్ నగదు చెక్కును అందజేశారు. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. సిబ్బంది ఆరోగ్యం పై దృష్టి సారించాలి వ్యాయామం చేయాలి, మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలి అని కోరారు. సిబ్బంది కుటుంబాలకు ఆరోగ్య భద్రత పథకం బాసట గా నిలుస్తుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు రవీందర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీసు సంఘం అధ్యక్షులు ఎస్ ఐ. రామచందర్, సంక్షేమ ఆర్ఎస్ఐ సాయిరాం, సిబ్బంది ఉన్నారు.

## హెడ్ కానిస్టేబుల్స్ గా ఉద్యోగోన్నతి.



క్రైం కౌంటర్ న్యూస్ సూర్యాపేట. ఫిబ్రవరి 26 ( గురునాథం జిల్లా బ్యూరో )

కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్స్ గా పని చేస్తున్న కె. విద్యాసాగర్ హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందారు. ఈమేరకు జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ప్రమోషన్ పొందిన హెడ్ కానిస్టేబుల్ ను ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలు కు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ కోరినారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరినారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు

ఎస్పీ వెంట పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్ సిబ్బంది ఉన్నారు.

## పాత జీ.ఓ ప్రకారమే జర్నలిస్టులకు అక్రెడిటేషన్స్ ఇస్తాం.



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

క్రైం కౌంటర్ న్యూస్, ఫిబ్రవరి 26 ( గురునాథం జిల్లా బ్యూరో)

జర్నలిస్టులకు పాత జీ.ఓ ప్రకారమే అక్రెడిటేషన్ కార్డులు జారీ చేస్తామని సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో మంత్రి పొంగులేటిని టీయూడబ్ల్యూజే నేతలు, కేబుల్ చానెల్స్ జర్నలిస్టుల జేఏసీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా జీ.ఓ 252, జీ.ఓ 103లో కేబుల్ ఛానల్స్ కు అక్రెడిటేషన్స్ జారీ విషయంలో అన్యాయం జరిగిన విషయాన్ని మంత్రికి వివరించారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాత జీ.ఓ ప్రకారమే జర్నలిస్టుకు అక్రెడిటేషన్స్ ఇస్తామని స్పష్టం చేశారు. ఎవరూ ఆందోళన చెందివద్దని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, తెంజు ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, సిటీ కేబుల్ ఎం.డి శివరామ కృష్ణ, ఎం.ఎస్ ఓ సంఘం నాయకులు వంగా శ్రీనివాస్ రెడ్డి, కేబుల్ చానెల్స్ జేఏసీ నాయకులు కడకంచి వెంకటేష్, హెచ్ వి.చలపతి, దేవేందర్, అరవింద్, బ్రహ్మం, రాజేష్ తదితరులు ఉన్నారు.

## భగీరథ మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలి.



నేటి నుంచి పట్టణమంతటా యధావిధిగా తాగునీటి సరఫరా.

కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 26 ( గురునాథం జిల్లా బ్యూరో)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణానికి తాగునీటిని అందించే మిషన్ భగీరథ మేజర్ పైపులైన్లకు జరుగుతున్న మరమ్మత్తు పనులను మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పైపులైన్ పనుల్లో జాప్యం వల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదని, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నేటి నుంచి పట్టణంలోని అన్ని వార్డులకు అంతరాయం లేకుండా తాగునీరు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఫీట్టర్ హనుమంతరావు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణపవరం స్టేజి వద్ద కాలేజీ బస్, ఆటో ఢీ, పలువురికి తీవ్ర గాయాలు



కాలేజీ బస్ ఆటో ఢీకొన్న ప్రమాదంలో 8 మందికి గాయాలు

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ ఫిబ్రవరి 26 నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ కోదాడ మండలంలోని గణపవరం స్టేజి వద్ద అనురాగ్ ఇంజనీరింగ్ కాలేజీ బస్, ఆటో ఢీకొన్న ప్రమాదంలో 8 మందికి గాయాలైనాయి. ఈ ప్రమాదం గురువారం నాడు చోటుచేసుకుంది. స్థానికులు చెప్పిన కథనం ప్రకారం తొగర్రాయి గ్రామం నుండి మల్లారెడ్డిగూడెం వైపు మిరపకాయ కూలీలతో వెళుతున్న ఆటో కు ఎదురుగా కంది బండ వైపు నుంచి వస్తున్న కాలేజీ బస్ గణపవరం గ్రామం వైపు ఒక్కసారిగా మలుపు తిరిగింది. అకస్మాత్తుగా బస్సు మలుపు తిరగడంతో ఆటో డ్రైవర్ కు అదుపు చేయడం సాధ్యం కాక ఢీ కొట్టినట్లు సమాచారం. ఢీకొన్న వెంటనే ఆటోలోని ప్రయాణికులు గాల్లో ఎగిరిపొడి రోడ్డుపై పడిపోయారు. గాయపడిన వారి వివరాలు. సావిత్రమ్మ, విజయలక్ష్మి కి తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి ఆందోళన కరంగా మారింది. సుకన్య, నాగమణి, రేణుక,రాంబాబు, వసంత సురేష్,ఉపేందర్ లకు స్వల్ప గాయాలు అయినాయి వీరంతా ఒకే గ్రామానికి చెందిన వారని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న, కోదాడ రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి, తరలించారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

## మంద కృష్ణన్న పోరాటం - కర్ల లలితమ్మకు ప్రభుత్వ ఉద్యోగం.





క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 26 ( గురునాథం జిల్లా బ్యూరో)

కోదాడ పట్టణానికి చెందిన మాదిగ యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ గురైన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు గత 100 రోజులుగా అనేక దశల వారీగా నడిపిన ఉద్యమ ఫలితంగా అలాగే రాజ్యాంగబద్ధంగా ఉన్న అనేక వ్యవస్థలను కదిలించిన ఫలితంగా కర్ల లలితమ్మ గారికి ప్రభుత్వ లభించింది.

గురువారం కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ మరియు ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ దయానందరాణి, ఎమ్మార్వో వజిద్ అలీ " కర్ల లలితమ్మ " కి ఎమ్మార్పీఎస్ నాయకుల సమక్షంలో ఉద్యోగ నియామక పత్రం అందజేశారు.

కర్ల లలితమ్మ కి షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖలో ఉద్యోగం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా కర్ల లలితమ్మ గారు ఎమ్మార్పీఎస్ అధినేత " మంద కృష్ణ మాదిగ " గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ నియామకం పత్రం అందించిన ఆర్డిఓ, ఎస్ సి డి డి, ఎమ్మార్వో గార్లకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపూరి రాజు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్ )

డా.గోవిందు నరేష్ మాదిగ

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు,

కొండపల్లి ఆంజనేయులు

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, మరియు వివిధ హోదాలలో ఉన్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, నియోజకవర్గ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్.





- కోదాడ పట్టణంలో ఇటీవల లాకప్ డెత్ కి గురైన దళిత యువకుడు "కర్ల రాజేశ్" కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.
- కర్ల రాజేశ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కర్ల రాజేశ్ కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్.
- ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 26 ( గురునాథం జిల్లా బ్యూరో)

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణంలో గల కర్ల రాజేష్ అనే యువకుడు ఇటీవల పోలీసులు కొట్టిన దెబ్బలకు మరణించిన విషయం తెలుసుకొని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కోదాడలో గురువారం కర్ల రాజేష్ కుటుంబాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కర్ల రాజేష్ చిత్రపటానికి పూలమాలవేసి ఆ కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తూ ఈ సందర్భంగా కలవకుంట్ల తారక రామారావు మాట్లాడుతూ, కర్ల రాజేష్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నుండి ఐదు లక్షలు రూపాయలు ఇస్తామని ప్రకటించిన టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.

గతంలో లాకప్ డెత్ లో మరణించిన మరియమ్మ కేసులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో న్యాయం చేశామని, కర్ల రాజేష్ మృతి కి కారుకులైన డిఎస్పి శ్రీధర్ రెడ్డిని ఇక్కడనుండి బదిలీ చేసి అనంతరం ఉత్తమ్ ప్రాతినిధ్యం వహిస్తున్న శాఖలో పెట్టుకోవడం విడ్డూరంగా ఉందని రాజేష్ మృతి కి కారకులైన పోలీస్ యంత్రాంగంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కర్ల రాజేశ్ కుటుంబానికి న్యాయం జరగకుంటే జాతీయ స్థాయి ఉద్యమానికి శ్రీకారం చుట్టడానికి సిద్ధమని, డిఎస్పి, సీఐ, ఎస్ఐ లను విధులనుండి తొలిగించాలి అని అన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబుకి ఘన సన్మానం.





క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 26 ( గురునాథం జిల్లా బ్యూరో)

కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబుని గురువారం ప్రముఖ పారిశ్రామికవేత్త తాళ్లూరి నరసింహారావు సరిత , రావెళ్ల కృష్ణారావు మాలతి దంపతులు శాలువా బుకేలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తాళ్లూరి నరసింహారావు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం గల ఎర్నేని కుసుమ బాబుకి చైర్మన్ పదవి లభించడం కోదాడ పట్టణానికి ప్రజలకి ఎంతో శుభసూచకమని అన్నారు. అదేవిధంగా ఎర్నేని కుసుమ బాబులకు మంచి ఆలోచనతో చైర్మన్ పదవి ఇచ్చినందుకు మంత్రి ఉత్తం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఓపెన్ చేయడానికి సిద్ధంగా ఉన్న ఎస్సీ కాంప్లెక్స్ షాపులను స్థానికులకే కేటాయించాలి....



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:-

కల్వకుర్తి ఆర్డిఓ ఎమ్మార్వో మున్సిపల్ కార్యాలయాల్లో వినతి పత్రం అందజేసిన కల్వకుర్తి మున్సిపాలిటీ నిరుద్యోగ యువత.

కల్వకుర్తి పట్టణంలోని యస్.సి. నిరుద్యోగ యువత నేరటి మల్లేష్ మాట్లాడుతూ అయ్యా మేము గత 30 సం॥రాల నుండి కల్వకుర్తి పట్టణంలో బస్టాండ్ సమీపంలో ఉన్న యస్.సి. హాస్టల్ ను గత ప్రభుత్వాలతో మాట్లాడి యం.యల్.ఎ. యం.పి. ల సహకారంతో దాని జిల్లా షెడ్యుల్డ్ కులాల సేవ సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ వారికి అప్పగించి వారి సహకారంతో గత ప్రభుత్వంలో ఉన్న యం.పి., యం.యల్. ఎ. సహకారంతో కల్వకుర్తి పట్టణంలోని చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగకల్పనకు కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో యస్.సి. కాంప్లెక్స్ 31 షాపులను నూతనంగా నిర్మించబడి గత 4 సం ||లుగా ప్రారంబానికి ఉన్నాయి. కాని ఆ యొక్క షాపులను ఈ రోజు తేది :- 23-02-2026 నాడు కల్వకుర్తి పట్టణం మరియు మండలం నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని అన్ని జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ వారు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. అయ్యా దయచేసి కల్వకుర్తి మండంలో ఉన్న యస్.సి. నిరుద్యోగ యువతకు కల్వకుర్తిలో ఉన్న షాపింగ్ కాంప్లెక్ విషయంలో ఎలాంటి ప్రమేయం లేదు. వారికి రాజకీయంగా గ్రామాల్లో యువతకు యం.పి.టి.సి., జడ్.పి.టి.సి. మరియు గ్రామీన ప్రాంతాలలో ఎన్నో ప్రభుత్వ పరంగా లబ్దిపొందుతున్నారు. వారి ప్రాంతాలలో మా కల్వకుర్తి పట్టణం యస్.సి. యువతకు ఎలాంటి ప్రభుత్వ పరంగా ఎలాంటి లబ్దిపోదండం లేదు, మరియు తేది :- 23-02-2026 నాడు ఇచ్చిన షాపింగ్ కాంప్లెక్స్ నోటిఫికేషన్ లో పొందపరచిన వయస్సు పరిమితినీ పొందపర్చారు దాని ఎత్తివేయాలి అన్ని కల్వకుర్తి నిరుద్యోగ యువత ప్రధానంగా డిమాండ్ చేస్తున్నాము. గత ప్రభుత్వంలో కేవలం కల్వకుర్తి మున్సిపాలిటీలో ఉన్న ఎస్సీలకు మాత్రమే ఈ ఎస్సీ కాంప్లెక్స్ లోని షాపులు ఇస్తాము అని చెప్పారు ఇప్పుడు ఉన్న ప్రభుత్వ కూడ అదే మాట అధికారులు ప్రజా ప్రతినిధులు హామీలు ఇచ్చారు. కానీ ఇప్పుడు గడిచిన రెండు సంవత్సరాలలో కొత్త ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత మున్సిపల్ ఎలక్షన్స్ అయిపోయిన వెంటనే ఇలాంటి నోటిఫికేషన్ ఇవ్వడం మాకు బాధాకరం. దయచేసి మా కల్వకుర్తి మున్సిపాలిటీ ఎస్సీ నిరుద్యోగులని దృష్టిలో పెట్టుకొని మొన్న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసి మళ్లీ కొత్తగా కల్వకుర్తి మున్సిపాలిటీ స్థానిక ఎస్సీ నిరుద్యోగులకు మాత్రమే ఎస్సీ కాంప్లెక్స్ లోని షాపులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ, 11వార్డు కాన్సిలర్ ఎనగొండ రామకృష్ణ 9వ వార్డు కౌన్సిలర్ చిత్తారి శ్రీను, మాజీ కాన్సిలర్ నేరటి చిన్న. పురుషోత్తం గాంధీ, నేరటి మల్లేష్,కనుక స్వామినాద్, రాగడం పల్లి శ్రీనివాసులు, ఇంజమూరి కరణ్ , పర్వాపకుల పరిశరములు, సతీష్ కల్వకుర్తి మున్సిపాలిటీ నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## హైకోర్టులో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులపై విచారణ 30 ఏప్రిల్ 2026 వరకు గడువు పొడిగింపు.

క్రైం కౌంటర్ న్యూస్, ఫిబ్రవరి 26 ( గురునాథం జిల్లా బ్యూరో)ఎ

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులకు సంబంధించిన జీఓ నంబర్ 252, జీఓ 103 సవరణలపై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ( టి యు డబ్ల్యూ జె ఎఫ్ ) దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో ఇవాళ విచారణ జరిగింది. ఈ సందర్భంగా అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు పొడిగించనున్నట్లు ప్రభుత్వం కోర్టుకు తెలియజేసింది.

తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్ కార్డుల నిబంధనల మార్పులపై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు కొనసాగించాలని ఆదేశించింది. ఈ పిటిషన్‌లో, జీఓ 252 మరియు సవరించిన జీఓ 103 వల్ల జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలు, సదుపాయాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఫెడరేషన్ పేర్కొంది. పిటిషనర్ తరఫున ప్రముఖ న్యాయవాది అడ్వొకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు.

విచారణ సందర్భంగా స్పెషల్ అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరణ ఇస్తూ, జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు తాత్కాలికంగా రెండు నెలల పాటు అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగిస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ వాదనలను రికార్డులోకి తీసుకున్న హైకోర్టు, ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డులు 2026 ఏప్రిల్ 30 వరకు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. అలాగే, జీఓ 252 మరియు సవరించిన జీఓ 103పై లేవనెత్తిన అభ్యంతరాలపై ప్రభుత్వం పూర్తి స్థాయి వివరణ సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాల తర్వాతకు వాయిదా వేసింది. ఈ మధ్యంతర ఉత్తర్వులతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్రిడిటెడ్ జర్నలిస్టులు ప్రభుత్వ కార్యక్రమాలు, సౌకర్యాలను ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించవచ్చని పేర్కొంది.

తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ సయ్యద్ ఘౌస్ ముహియుద్దీన్ అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడగింపును స్వాగతిస్తూ, ఇది తాత్కాలిక ఊరట మాత్రమేనని,

## ఇసుక రీచ్ ప్రారంభం...

సంబంధిత వివరాలకు.. అధికారులను సంప్రదించండి..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:-

లింగసానిపల్లి గ్రామం, కల్వకుర్తి మండలం లో ఇసుక రీచ్ ఏఏ దినములలో ఓపెన్ చేస్తున్నారు మరియు ఎప్పటి వరకు ఓపెన్ చేస్తారు, ఎప్పటి వరకు క్లోజ్ చేస్తారో మొదలైన వివరాలు అన్ని కూడా కింద తెలియపరచిన సంబంధిత అధికారుల ద్వారానే జరుగుతుంది.

దయచేసి మీరు ఇసుక గురించి ఏదైనా రాసేటప్పుడు ఒక్క సారి కింద తెలిపిన అధికారులను సంప్రదించి ఈ రోజు ప్రభుత్వ పథకం మన ఇసుక, మన వాహనం ద్వారా ఇసుక రీచ్ నడిచిందా లేదా అని తెలుసుకునగలరు, దానికి సంబందించిన వార్తలు రాయగలరు.. కొన్నిసార్లు ఇసుక రీచ్ ఓపెన్ అయ్యి నడుస్తున్న కూడా కొంతమంది మీడియా మిత్రులకు తెలియకపోవడం వలన, మీడియా మిత్రులు అయోమయానికి గురి అవుతున్నారు.. కాబట్టి వారి యొక్క సౌఖర్యార్థం మైనింగ్ అధికారులయొక్క నంబర్స్ పెట్టడం జరుగుతుంది. మీకేదైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారుల ద్వారా వివరణ తీసుకోగలరు..శ్రీకాంత్ ఎస్ఆర్ఓ


6305668494సాండ్ రీచ్ ఆఫీసర్ నాగర్ కర్నూల్ జిల్లా ఆనంద్ ఏ ఎస్ ఆర్ ఓ

8897758018

ఏరియా రీచ్ ఆఫీసర్

లింగసాన్పల్లి కల్వకుర్తి ఇంకా ఏదైనా సందేహాలు ఉంటే , కల్వకుర్తి ఎమ్మార్వో ను కూడా సంప్రదించవచ్చు. అని కల్వకుర్తి సీఐ నాగార్జున ఒక ప్రకటనలో తెలిపారు.

## సైబర్ వలలో సురవరం సుధాకర్‌రెడ్డి సతీమణి.



సీపీఐ దివంగత నేత సురవరం సుధాకర్‌రెడ్డి భార్య విజయలక్ష్మి సైబర్ నేరగాళ్ల చేతిలో చిక్కి మోసపోయారు. ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో కేటుగాళ్లు వల విసరగా.. రూ.10.91 లక్షలు పోగొట్టుకున్నారు. దీంతో ఆమె సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించారు. అయితే ఆమె బ్యాంకు రిటైర్డ్ ఉద్యోగం కావటం గమనార్హం. సైబర్ మోసగాళ్లు రెచ్చిపోతున్నారు. రకరకాల పద్ధతుల్లో వల విసిరితూ అమాయకులను బురిడీ కొట్టిస్తున్నారు. అయితే వీరి వలలో సామాన్యులే కాకుండా ఉన్నత విద్యావంతులు, వర్గాలకు చెందిన వారు కూడా ఉంటున్నారు. కొద్ది రోజుల క్రితం సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ సైబర్ మోసానికి గురైన సంగతి తెలిసిందే. స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో ఆమె నుంచి రూ.కోట్లు కొట్టేశారు. బంగారం సైతం తాకట్టు పెట్టి ఆమె పెట్టుబడులు పెట్టింది. తాజాగా.. సీపీఐ దివంగత నేత సురవరం సుధాకర్‌రెడ్డి సతీమణి సైతం సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయారు. సోషల్ మీడియాలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేరుతో వచ్చిన ఫేక్ పెట్టుబడుల వీడియో ప్రకటన చూసి ఆయన భార్య బీవీ విజయలక్ష్మి రూ.10.91 లక్షలు పోగొట్టుకున్నారు. ఆ వెంటనే సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విజయలక్ష్మి బ్యాంకు ఉద్యోగిగా పదవీ విరమణ చేయటం గమనార్హం. గతేడాది డిసెంబరులో సామాజిక మాధ్యమాల్లో నిర్మలా సీతారామన్ పేరుతో ఒక పెట్టుబడి ప్రకటన చూశారు. సెబీ ఆధ్వర్యంలో ట్రేడింగ్‌లో పెట్టుబడులకు అవకాశముందని నమ్మించారు. క్వాంటాపల్స్ సంస్థ ఇందుకు సేవలు అందిస్తోందని చెబుతూ ప్రకటన కింద ఉన్న లింక్ ఉంచారు. విజయలక్ష్మి లింక్ మీద క్లిక్ చేయగా.. ఆర్థిక సలహాదారు ఆదిత్య సుబ్రహ్మణ్యం పేరుతో వాట్సాప్‌లో విజయలక్ష్మికి ఒకరు పరిచయమయ్యారు.అతడు చెప్పినట్లు చేస్తూ ఒక యాప్‌లో వివరాలు నమోదు చేసుకున్న విజయలక్ష్మి ముందుగా ఎంట్రీ ఫీజు కింద రూ.13 వేలు చెల్లించారు. అనంతరం పెట్టుబడుల పేరుతో ఈ ఏడాది జనవరి 30న రూ.1.99 లక్షలు బదిలీ చేయించుకున్నారు. ఆ తర్వాత యూకే నుంచి ఆడంస్మిత్ పేరుతో మరో వ్యక్తి సంప్రదించి మొత్తం 32 వేల డాలర్లు అందాయని.. వెరిఫికేషన్ పేరుతో ఆమెకు చెందిన ఎస్‌బీఐ అకౌంట్ వివరాలు అడిగారు. అనంతరం అదనంగా మరో రూ.1.80 లక్షలు కూడా వసూలు చేశారు. కొద్దిసేపటి తర్వాత ట్రాన్సక్షన్ క్యాన్సిల్ అయిందని చెబుతూ మళ్లీ డబ్బులు పంపాలని కోరారు. ఇలా ఫిబ్రవరి 13వ తేదీ వరకు పలు ధపాలుగా మొత్తం రూ.10.91 లక్షలు వసూలు చేశారు. పెట్టుబడి రిటర్న్లు ఇవ్వకుండా పదేపదే డబ్బు అడగడంతో ఆమె మోసపోయాని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు




# టీ20 వరల్డ్ కప్ నుంచి శ్రీలంక ఔట్..సెమీస్‌కు చేరువైన న్యూజిలాండ్

**టీ20 ప్రపంచకప్ 2026** నుంచి శ్రీలంక నిష్క్రమించింది. సెమీస్ చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో 61 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. సూపర్-8లో వరుసగా రెండో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది. మరోవైపు సూపర్-8లో తొలి విజయాన్ని నమోదు చేసిన న్యూజిలాండ్ గ్రూప్-2 పాయింట్ల పట్టికలో రెండో స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. సెమీస్ అవకాశాలను గణనీయంగా పెంచుకుంది. టీ20 ప్రపంచకప్ 2026 ఎడిషన్‌లో న్యూజిలాండ్ సెమీఫైనల్‌కు చేరువైంది. బుధవారం కొలంబోలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. ఆతిథ్య జట్టును చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. అనంతరం శ్రీలంకను 107/8 పరుగులకు పరిమితం చేసింది. దీంతో రెండు మ్యాచ్‌లలో మూడు పాయింట్లతో గ్రూప్-2 పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానానికి చేరింది. సెమీస్ అవకాశాలను గణనీయంగా మెరుగుపర్చుకుంది. మరోవైపు వరుసగా రెండో మ్యాచ్‌లో ఓడిన శ్రీలంక టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లో 169 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఏదీ కలిసిరాలేదు. ఇన్నింగ్స్ తొలి బంతికే పతుమ్ నిస్సాంక గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లెవరూ కూడా క్రీజులో నిలబడలేకపోయారు. కుశాల్ మెండిస్ (22 బంతుల్లో 11 రన్స్), చరిత్ అసలంక (9 బంతుల్లో 5 రన్స్), రత్ననాయకే (18 బంతుల్లో 10 రన్స్), దసున్ శనక (3), హేమంత (3) దారుణంగా విఫలమయ్యారు. దీంతో ఏ దశలోనూ శ్రీలంక పోటీ ఇవ్వలేకపోయింది. చివరకు 107/8కు పరిమితమై, 61 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్.. 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. ఓ దశలో 84/6తో పీకల్లోతు కష్టాల్లో పడ్డ కివీస్‌ను.. కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (26 బంతుల్లో 47 రన్స్), మెక్‌కోంచీ (23 బంతుల్లో 31 రన్స్) ఆదుకున్నారు. ఇక సూపర్-8లో పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. దీంతో ఇరు జట్లకు ఒక్కో పాయింట్ దక్కింది. మంగళవారం నాటి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ చేతిలో పాకిస్థాన్ ఓడిపోయింది. దీంతో పాయింట్స్ టేబుల్‌లో మూడో స్థానానికి పడిపోయింది. తాజా విజయంతో న్యూజిలాండ్ రెండో ప్లేసును సుస్థిరం చేసుకుంది. గ్రూప్-2 నుంచి ఇప్పటికే ఇంగ్లాండ్ సెమీఫైనల్ చేరింది. ఇంగ్లాండ్‌తో జరిగే మ్యాచ్‌లో గెలిస్తే.. ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా టేబుల్ టాపర్‌గా న్యూజిలాండ్ సెమీస్‌లోకి అడుగుపెడుతుంది. ఓడిపోతే.. ఇతర మ్యాచ్ ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.







# జింబాబ్వే తో మ్యాచ్.. భారత్‌కు గుడ్‌న్యూస్..




టీ20 ప్రపంచకప్‌లో జింబాబ్వేతో సూపర్-8 మ్యాచ్‌కు ముందు టీమిండియాకు గుడ్‌న్యూస్! జింబాబ్వేతో మ్యాచ్ గురువారం చెన్నై వేదికగా జరగనుండగా.. ఈ మ్యాచ్ కోసం తాజా పిచ్‌ను ఉపయోగించనున్నట్లు సమాచారం. పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌పై ఈ మ్యాచ్ నిర్వహిస్తారని తెలుస్తోంది. అదే జరిగితే ఈ మ్యాచ్‌లో భారీ స్కోర్లు నమోదు అయ్యే అవకాశం ఉందని సమాచారం. టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా గురువారం.. జింబాబ్వేతో తలపడనుంది. సూపర్-8 తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో 76 పరుగుల తేడాతో పరాజయం పాలైన భారత్.. సెమీఫైనల్ రేసులో వెనకబడిపోయింది. ఇప్పుడు కేవలం మిగిలిన రెండు మ్యాచ్‌లలో గెలవడమే కాకుండా.. మిగతా జట్ల ప్రదర్శన లేదా భారీ పరుగుల తేడాతో విజయం అవసరమైంది. అయితే జింబాబ్వేతో మ్యాచ్‌కు ముందు టీమిండియాకు గుడ్‌న్యూస్ అందింది! చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా గురువారం భారత్, జింబాబ్వే మ్యాచ్ జరగనుంది. దీనికోసం ఇప్పటికే ఉపయోగించిన పిచ్‌ను కాకుండా.. తాజా పిచ్‌ను వినియోగించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆ పిచ్‌ను ఇన్ని రోజులూ దేశవాళీ మ్యాచ్‌ల కోసం వినియోగించలేదని తెలుస్తోంది. ఆ పిచ్ పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని, బంతి బ్యాట్ మీదకు చక్కగా వస్తుందని సమాచారం. దీంతో భారత్, జింబాబ్వే మ్యాచ్‌లో భారీ స్కోర్లు నమోదు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం టీమిండియా నెట్ రన్‌రేట్ -3.800గా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో రన్‌రేట్‌ను మెరుగుపర్చుకోవాలంటే జింబాబ్వేపై కనీసం 100కు పైగా పరుగుల తేడాతో గెలవాల్సి ఉంటుంది. అలా కాకుండా జింబాబ్వే ఫస్ట్ బ్యాటింగ్ చేస్తే.. కనీసం 15 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించాలి. అప్పుడే భారత జట్టు నెట్‌రన్‌రేట్ పెరుగుతుంది. ఇలాంటి సమయంలో చెన్నై పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా ఉండనుందనే వార్త.. అభిమానుల్లో సంతోషం నింపుతోంది. మరి దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో విఫలమైన భారత బ్యాటర్లు జింబాబ్వేపై ఎలాంటి ప్రదర్శన చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఇక సూపర్-8 మ్యాచ్‌లలో భాగంగా గ్రూప్-2 నుంచి ఇంగ్లాండ్ సెమీఫైనల్ చేరింది. దీంతో ఈ ఎడిషన్‌లో సెమీస్ చేరిన తొలి జట్టుగా ఆ జట్టు అవతరించింది. సెమీస్ చేరే మిగతా మూడు జట్లు ఏవి అనేది తేలాల్సి ఉంది. గ్రూప్-1 నుంచి దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ సైతం రేసులో ఉన్నాయి. మిగిలిన రెండు మ్యాచ్‌లలో భారీ తేడాతో భారత్ గెలిస్తే.. ఈ రెండు జట్లలో ఒక దాన్ని వెనక్కి నెట్టే అవకాశం ఉంది.

# హీటెక్కిన రంజీ ట్రోఫీ ఫైనల్..



రంజీ ట్రోఫీ ఫైనల్‌లో జమ్మూ కశ్మీర్ కెప్టెన్ పరాస్ డోగ్రా, కర్ణాటక ఫీల్డర్ కేవీ అనీష్‌పై హెడ్‌బట్ చేయడంతో వివాదంలో చిక్కుకున్నాడు. స్లెడ్జింగ్ కారణంగా ఆగ్రహించిన డోగ్రా ఈ చర్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు గాను అతడిపై మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా విధించే అవకాశం ఉంది. అయితే అధికారులు దీన్ని మ్యాచ్ ఉత్కంఠలో జరిగిన చర్యగా భావిస్తున్నారు. ఈ సంఘటన జమ్మూ కాశ్మీర్ ఆటతీరును పెద్దగా ప్రభావితం చేయలేదు. సహిల్ లోత్రా పోరాట ఇన్నింగ్స్‌తో జట్టు 584 పరుగులు చేసింది. హుబ్లీ వేదికగా జరుగుతున్న రంజీ ట్రోఫీ ఫైనల్‌లో ఊహించని ఉద్రిక్తత ఘటన చోటు చేసుకుంది. జమ్మూ కశ్మీర్ జట్టు కెప్టెన్ రపాస్ డోగ్రా.. మ్యాచ్ రెండో రోజు కర్ణాటక సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్ కేవీ అనీష్‌తో జరిగిన ఘర్షణ కారణంగా తన మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా చెల్లించాల్సి వచ్చే పరిస్థితి ఏర్పడింది. మొదటి రోజు 9 పరుగుల వద్ద గాయంతో రిటైర్ అయిన డోగ్రా, రెండో రోజు మళ్లీ బ్యాటింగ్‌కు దిగిన సమయంలో కర్ణాటక ఫీల్డర్ల నుంచి స్లెడ్జింగ్ ఎదుర్కొన్నాడు. ముఖ్యంగా సిల్లీ పాయింట్‌లో ఉన్న అనీష్ మాటలు డోగ్రాను తీవ్రంగా ఆగ్రహానికి గురి చేశాయి. 101వ ఓవర్‌లో ప్రసిద్ధ్ కృష్ణ వేసిన షార్ట్ బంతికి ఎడ్జ్ తగిలి ఫోర్ వెళ్లిన తర్వాత, మాటల యుద్ధం మరింత పెరిగింది. ఆ సమయంలో డోగ్రా నేరుగా అనీష్ వద్దకు వెళ్లి హెల్మెట్‌పై హెడ్‌బట్ చేయడంతో మైదానంలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. వెంటనే మయాంక్ అగర్వాల్ జోక్యం చేసుకుని ఇద్దరినీ పక్కకు తీశాడు. ఆ వెంటనే కర్ణాటక కెప్టెన్ దేవదత్ పడిక్కల్‌తో పాటు అంపైర్లు రంగంలోకి దిగడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మ్యాచ్ రిఫరీ నారాయణన్ కుట్టీ అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉన్నప్పటికీ, ఈ ఘటనకు డోగ్రాపై ఫైన్ ఖరారు కావడం ఖాయమని తెలుస్తోంది. అయితే ఇది ఉద్దేశపూర్వక దాడి కాదని, మ్యాచ్ ఉత్కంఠలో జరిగిన చర్యగా అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. ఈ సంఘటన జమ్మూ కశ్మీర్ ఆటతీరుపై పెద్దగా ప్రభావం చూపలేదు. మూడో రోజు లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ సాహిల్ లోత్రా 138 బంతుల్లో 72 పరుగులతో జట్టును నిలబెట్టాడు. దీంతో జమ్మూ కశ్మీర్ 584 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం డోగ్రా 70 పరుగులు చేసి మంచి ఇన్నింగ్స్ ఆడగా, శ్రేయాస్ గోపాల్ అతడిని ఔట్ చేశాడు. ఈ ఘర్షణ కర్ణాటక ఫీల్డర్లలో మరింత ఉత్సాహాన్ని నింపినప్పటికీ, మ్యాచ్ మాత్రం చివరి వరకు ఉత్కంఠభరితంగా కొనసాగింది. హుబ్లీలో జరుగుతున్న ఈ ఫైనల్ పోరులో ఇరు జట్లు విజయం కోసం తీవ్రంగా పోరాడుతున్నాయి.

# టర్కీలో ఓ అరుదైన సంఘటన పక్షికి సీపీఆర్ చేసిన ఫుట్‌బాల్ ప్లేయర్



**టర్కీ** లో ఓ అరుదైన సంఘటన చోటు చేసుకుంది. ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగుతుండగా బంతి తగిలి గాయపడిన సీగల్ పక్షికి ఆటగాడు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇస్తాంబుల్ ఫస్ట్ అమెచ్యూర్ లీగ్‌లో భాగంగా ఇస్తాంబుల్ యుర్దమ్ స్పోర్- మెవ్లానాకపి గుజెల్‌హిసార్ జట్లు ప్లే ఆఫ్ ఫైనల్‌లో తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ జరుగుతుండగా గోల్ కీపర్ ముహమ్మీత్ కొట్టిన బంతి అక్కడే ఎగురుతున్న సీగల్ పక్షికి బలంగా తగిలింది. వెంటనే అది మైదానంలోనే కుప్పకూలింది. ఇస్తాంబుల్ కెప్టెన్ కాటన్ హుటాహుటిన పక్షి దగ్గరికి చూశాడు. శ్వాస తీసుకోవడం లేదని గమనించి వెంటనే సీపీఆర్ చేసి కాపాడాడు. అక్కడే వైద్య బృందానికి సీగల్‌ను అప్పగించాడు. ఈ విషయంపై కాటన్ స్పందించాడు. 'మైదానంలో ఏదో పడుతున్నట్లు అనిపించింది. వెంటనే దగ్గరికి వెళ్లి చూసేసరికి అది సీగల్ పక్షి. బంతి బలంగా తాకడం వల్ల ఊపిరి తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతుంది. దీంతో సీపీఆర్ చేయాలని అనుకున్నా. అదృష్టం కొద్ది పక్షిలో కదలిక కనిపించింది. ఈ మ్యాచ్‌లో మేము ఓడిపోయినా.. ఛాంపియన్స్‌గా నిలివకపోయినా ఓ ప్రాణాన్ని కాపాడటమే ముఖ్యమని భావించాను' అని కాటన్ వెల్లడించాడు. మ్యాచ్ కామెంటేటర్ స్పందిస్తూ.. 'ఇది ఫుట్‌బాల్ చరిత్రలోనే అరుదైన క్షణం' అంటూ వ్యాఖ్యానించాడు. సీగల్ పక్షిని పరీక్షించిన వైద్య బృందం.. దాని రెక్కలకు గాయమైందని ఎలాంటి ప్రాణాపాయం లేదని వెల్లడించారు. కాగా కాటన్ చేసిన పనికి నెట్టింట ప్రశంసల జల్లు కురుస్తోంది.

# రంజీ ట్రోఫీ ఫైనల్.. రెండో రోజు ఆట



రంజీ ట్రోఫీ ఫైనల్‌లో భాగంగా కర్ణాటక-జమ్ము కశ్మీర్ జట్లు తలపడుతున్నాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేస్తోన్న జమ్ము జట్టు అదరగొడుతుంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్లు కోల్పోయి 527 పరుగులు చేసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి 117 పరుగులతో అజేయంగా ఉన్న శుభమ్ పుందిర్.. రెండో రోజు మరో నాలుగు పరుగులు జోడించి 121 పరుగులకు ఔటయ్యాడు. కాగా ఇప్పటికి వరకు ఓ సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు నమోదు కావడం విశేషం. కర్ణాటక బౌలర్లు ఎంత శ్రమించినా జమ్ము బ్యాటర్లను ఆలౌట్ చేయలేకపోతున్నారు. ప్రస్తుతం క్రీజులో సాహిల్ లోత్రా(57లి), అబిద్ ముస్తాక్(20లి) ఉన్నారు. ఓవర్‌నైట్ 284/2 స్కోరుతో రెండో రోజు ఆటను ప్రారంభించిన జమ్ముకశ్మీర్.. స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లను కోల్పోయింది. తొలి రోజు రిటైర్డ్ హర్ట్‌గా డకౌట్‌కు వెళ్లిన కెప్టెన్ పరాస్ డోగ్రా(70) తిరిగి క్రీజులోకి వచ్చాడు. అతడు కన్హియా వాదవాన్(70)తో కలిసి ఏకంగా 110 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇప్పటి వరకు కర్ణాటక బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 3, విద్యాధర్ పాటిల్, శ్రేయాస్ గోపాల్, శిఖర్ శెట్టి తలొక వికెట్ పడగొట్టారు.




# 'వారణాసి' సీన్స్ షూట్ చేసినట్లు చెప్పిన రాజమౌళి



అక్కినేని నాగార్జున, నిర్మాత శోభు యార్లగడ్డ కలిసి భారతదేశంలోనే అతిపెద్ద మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ ల్యాబ్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఎస్.ఎస్.రాజమౌళి ఈ మోషన్ క్యాప్చర్ ఫెసిలిటీని లాంచ్ చేసి, దీనికి సంబంధించిన వివరాలను పంచుకున్నారు. తన తదుపరి చిత్రం 'వారణాసి' కోసం ఇప్పటికే ఈ టెక్నాలజీని ఉపయోగించినట్లు వెల్లడించారు. ఇకపై విజువల్ వండర్స్ కోసం మన ఫిలిం మేకర్స్ ఇతర దేశాలపై ఆధారపడాల్సిన అవసరం లేదని నాగార్జున, రాజమౌళి అన్నారు. తెలుగు సినిమా ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా సత్తా చాటుతోంది. మన ఫిలిం మేకర్స్ హాలీవుడ్ రేంజ్ లో సినిమాలు తెరకెక్కిస్తున్నారు. ఎప్పటికప్పుడు సరికొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ, బిగ్ స్క్రీన్ పై అద్భుతమైన చిత్రాలను ఆవిష్కరిస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు ఆధునిక టెక్నాలజీలో తెలుగు సినీ ఇండస్ట్రీ మరో ముందుడగు వేయడానికి 'అన్నపూర్ణ స్టూడియోస్' మార్గం సుగమం చేసింది. హాలీవుడ్ స్టూడియోలకే పరిమితమైన వరల్డ్ క్లాస్ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీతో హాలీవుడ్ ఫిలిం మేకర్స్ విజువల్ వండర్స్ క్రియేట్ చేస్తున్న సంగతి తెలిసిందే. 'అవతార్' లాంటి సినిమాలు ఈ టెక్నాలజీ సాయంతోనే రూపొందించారు. ఈ సాంకేతికత కోసం తెలుగు మేకర్స్ ఇతర దేశాల స్టూడియోలపై ఆధారపడాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు భారతదేశంలోనే అతిపెద్ద మోషన్ & పెర్ఫార్మెన్స్ క్యాప్చర్ టెక్నాలజీని మోక్యాప్ ల్యాబ్' పేరుతో అక్కినేని నాగార్జునకు చెందిన అన్నపూర్ణ స్టూడియోస్ బుధవారం ప్రారంభించింది. అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి తన చేతుల మీదుగా ఈ ల్యాబ్‌ను ఆవిష్కరించారు. అన్నపూర్ణ స్టూడియోస్, 'బాహుబలి' నిర్మాత శోభు యార్లగడ్డకు చెందిన మిహిరా విజువల్ ల్యాబ్స్, హాలీవుడ్ కంపెనీ యానిమాట్రిక్ ఫిల్మ్ డిజైన్ సంయుక్తంగా ఈ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చాయి. రాజమౌళి గతంలో అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఏర్పాటు చేసిన 'డాల్బీ సినిమా ప్రాసెస్' సౌకర్యాన్ని ప్రారంభించారు. ఇప్పుడు మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని ఆవిష్కరించారు. ఈ విషయాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ, రాజమౌళి సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నారు. రాజమౌళి ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా 'వారణాసి' అనే గ్లోబ్ ట్రాటింగ్ యాక్షన్ అడ్వెంచర్ మూవీని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో కొన్ని కీలక సన్నివేశాలను అన్నపూర్ణ స్టూడియోస్‌లోని మోక్యాప్ ల్యాబ్'లోనే షూట్ చేసినట్టు రాజమౌళి తెలిపారు. ఫైనల్ గా హైదరాబాద్ లోనే వరల్డ్ క్లాస్ మోషన్ క్యాప్చర్ ఫెసిలిటీ అందుబాటులోకి వచ్చినందుకు చాలా హ్యాపీగా ఉందని అన్నారు. భారతీయ సినీ ప్రయాణంలో ఇదొక మైలురాయి అని నాగార్జున అభివర్ణించారు. ఇందులో గేమింగ్, యానిమేషన్, ఫీచర్ ఫిలిం మేకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. వరల్డ్ సినీ నిర్మాణ సంస్థలకు ఇండియా నుంచే అత్యుత్తమ టెక్నిషియన్స్ వెళ్తున్నారని, కానీ అలాంటి అధునాతన సౌకర్యాలు మాత్రం మనకు అందుబాటులో ఉండటం లేదని రాజమౌళి ఈ సందర్భంగా అన్నారు. "బాహుబలి, ఈగ, వంటి సినిమాలు తెరకెక్కిస్తున్నప్పుడు.. మనకు మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ సౌకర్యం ఉంటే ఇంకా బెస్ట్ గా ఎలా చేయొచ్చా? అనుకునేవాడిని. ఎట్టకేలకు ఇది మనకు అందుబాటులోకి వచ్చింది. ఇండియన్ ఫిలిం మేకర్స్ ఆలోచనా ధోరణి అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లొచ్చు. నేను ప్రపంచవ్యాప్తంగా ఉన్న మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ స్టూడియోలను సందర్శించా. ఏ అండ్ ఎం వరల్డ్ క్లాస్ టెక్నాలజీని అందిస్తోంది. ఆల్రెడీ 'వారణాసి' కోసం ఈ ఫెసిలిటీ వినియోగించుకుని కీలకమైన మోషన్ క్యాప్చర్ సీన్స్ తీశా. అవి అద్భుతంగా వచ్చాయి" అని రాజమౌళి చెప్పారు.



# లంగావోణీలో అచ్చ తెలుగమ్మాయిలా మృణాల్ ఠాకూర్..



'సీతారామం' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి మెరుపుతీగలా అడుగుపెట్టిన మృణాల్ ఠాకూర్, తన తొలి చిత్రంతోనే తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న సంగతి తెలిసిందే. సీత పాత్రలో ఆమె కనబరిచిన ఒద్దికైన నటన, పద్ధతైన ఆహార్యం తెలుగువారికి ఆమెను ఒక 'క్లాసిక్ హీరోయిన్'గా దగ్గర చేశాయి. ఆ సినిమా ఘనవిజయంతో టాలీవుడ్‌లో ఓ క్రేజీ స్టార్‌గా ఎదిగిన మృణాల్, వరుస అవకాశాలను అందిపుచ్చుకుంటూ తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. ప్రస్తుతం ఆమె సంతోష్ శోభన్ సరసన నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'డెకాయిట్'. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, మృణాల్ ఠాకూర్ సోషల్ మీడియా వేదికగా సినిమా సెట్స్‌లో తీసుకున్న కొన్ని ఆసక్తికరమైన ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోలలో ఆమె మునుపెన్నడూ చూడని సరికొత్త లుక్‌లో కనిపిస్తూ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 'డెకాయిట్' అంటే గ్యాంగ్‌స్టర్ లేదా దోపిడీదారుడు అనే అర్థం వచ్చేలా, ఈ చిత్రంలో మృణాల్ పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. మృణాల్ పంచుకున్న ఫోటోలు చూస్తుంటే, ఆమె ఈ పాత్ర కోసం భారీగానే మేకోవర్ అయినట్లు స్పష్టమవుతోంది. గత సినిమాల్లో సాఫ్ట్ రోల్స్ చేసిన మృణాల్, ఇప్పుడు ఈ యాక్షన్ డ్రామాలో ఒక రఫ్ అండ్ టఫ్ క్యారెక్టర్‌ను పోషిస్తున్నట్లు తెలుస్తోంది. షూటింగ్ లొకేషన్‌లోని విజువల్స్ చూస్తుంటే మేకింగ్ క్వాలిటీ కూడా చాలా రిచ్‌గా కనిపిస్తోంది. కేవలం అందంతోనే కాకుండా, వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలనే తపన ఈ ఫోటోల్లో కనిపిస్తోంది. ఈ సినిమా కోసం ఆమె ప్రత్యేకంగా కొన్ని పోరాట ఘట్టాల్లో కూడా పాల్గొంటున్నట్లు సమాచారం. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు షేర్ చేసిన నిమిషాల్లోనే వైరల్‌గా మారాయి, నెటిజన్లు ఆమె కొత్త లుక్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సీతారామంలోని హోమ్లీ గర్ల్ లుక్ నుండి 'డెకాయిట్'లోని ఈ ఇంటెన్స్ లుక్ వరకు మృణాల్ ప్రయాణం అద్భుతమని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. అటు బాలీవుడ్, ఇటు టాలీవుడ్ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ దూసుకుపోతున్న మృణాల్‌కు ఈ సినిమా మరో పెద్ద మలుపు కానుంది. టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా కథా బలమున్న సినిమాలను ఎంచుకుంటున్న మృణాల్ తీరు పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది. 'డెకాయిట్' షూటింగ్ చివరి దశకు చేరుకుందని, త్వరలోనే టీజర్ లేదా ట్రైలర్ విడుదల చేసే ఆలోచనలో చిత్ర బృందం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. లొకేషన్ ఫోటోల్లో మృణాల్ కళ్లల్లో కనిపిస్తున్న ఆ ఇంటెన్సిటీ సినిమా రేంజ్‌ను చెప్పకనే చెబుతోంది. సీతగా మెప్పించిన ఈ ముద్దుగుమ్మ, గ్యాంగ్‌స్టర్ డ్రామాలో ఎలా మెప్పిస్తుందో చూడాలని ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఫోటోల ద్వారా షూటింగ్ వాతావరణాన్ని చూపిస్తూనే, సినిమాపై హైప్ క్రియేట్ చేయడంలో మృణాల్ సక్సెస్ అయింది. మృణాల్ ఠాకూర్ తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన దశలో ఉన్న తరుణంలో, 'డెకాయిట్' చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్స్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. అడివి శేష్ హీరోగా నటిస్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామాలో మృణాల్ 'సరస్వతి అలియాస్ జూలియట్' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతోంది. తాజాగా విడుదలైన 'రూబరూ' సాంగ్ ప్రోమోలో ఆమె లంగావోణీ ధరించి, అచ్చ తెలుగమ్మాయిలా మెరిసిపోతూ అభిమానుల మనసు దోచుకుంది. ఈ పాటలో మృణాల్, అడివి శేష్ మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా పండిందని, వారిద్దరి ప్రయాణం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

# వివాహం బంధంతో ఒక్కటైన విజయ్-రష్మిక..



విజయ్ దేవరకొండఉరష్మిక మందానా వివాహం ఉదయ్‌పూర్‌లో ఘనంగా జరిగినట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. ఉదయం 10:10కి హిందూ సంప్రదాయంలో విజయ్ తాళి కట్టగా, సాయంత్రం రష్మిక కుటుంబ కొడవ పద్ధతిలో మరోసారి పెళ్లి జరగనుందని సమాచారం. అత్యంత ప్రైవేట్‌గా జరిగిన ఈ వేడుక సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది . అభిమానులు "విరోష్" జంటకు శుభాకాంక్షలు వెల్లువెత్తిస్తున్నారు. మార్చి 4 న హైదరాబాద్‌లో గ్రాండ్ రిసెప్షన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి . రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ , నేషనల్ క్రష్ రష్మిక మందానా వివాహం అట్టహాసంగా జరిగింది. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో గురువారం (ఫిబ్రవరి 26, 2026) ఉదయం 10:10 గంటలకు విజయ్ దేవరకొండ, రష్మిక మెడలో తాళి కట్టి వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అత్యంత ప్రైవేట్‌గా నిర్వహించిన ఈ వేడుకకు ఇరువురి కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరైనట్లు తెలుస్తోంది. సంప్రదాయం, ఆచారం, ఆత్మీయతల మేళవింపుగా జరిగిన ఈ పెళ్లి ఏర్పాట్లు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. సోషల్ మీడియాలో (ఒఎఱ=శీంష్ట్ర- ఔవఎఎఱఅస్త్ర) హ్యాష్‌ట్యాగ్‌తో ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. రెండు సంస్కృతుల కలయికగా జరగడం ఈ వివాహ వేడుక ప్రత్యేకతగా నిలుస్తోంది. ఉదయం విజయ్ వైపు నుంచి హిందూ సంప్రదాయ పద్ధతిలో పెళ్లి నిర్వహించగా, సాయంత్రం 4:30 గంటలకు రష్మిక కుటుంబ సంప్రదాయం అయిన కొడవ పద్ధతిలో మరోసారి వివాహం జరగనున్నట్లు సమాచారం. రష్మిక కొడవ వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో వారి సంప్రదాయాలకు అనుగుణంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది. పెళ్లి వేడుకల భాగంగా 'విరోష్ ప్రీమియర్ లీగ్' పేరుతో సరదాగా చిన్న క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం కూడా సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అలాగే బుధవారం జరిగిన హల్దీ వేడుక ఫోటోలు కూడా నెట్టింట షేర్ అవుతున్నాయి. విజయ్ఉ రష్మికల పెళ్లి వార్త బయటకు రావడంతో అభిమానులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు చెబుతున్నారు. సినీ ప్రముఖులు, ఫ్యాన్స్ క్లబ్‌లు ప్రత్యేక పోస్టర్లతో ఈ జంటకు అభినందనలు తెలుపుతున్నారు. "విరోష్" పేరుతో ఈ జంటకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ మరోసారి స్పష్టమైంది. ఏడేళ్ల ప్రేమ ప్రయాణం తర్వాత వివాహ బంధంతో ఒక్కటయ్యారనే భావనతో అభిమానులు భావోద్వేగ పోస్టులు పెడుతున్నారు. ఆసక్తికరంగా, వీరిద్దరి మధ్య ఏజ్ గ్యాప్ కూడా ఏడేళ్లే కావడం సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. వివాహం అనంతరం హైదరాబాద్‌లో గ్రాండ్ రిసెప్షన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మార్చి 4న సాయంత్రం హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో ఈ వేడుక జరగనున్నట్లు సమాచారం. ఇప్పటికే సినీ, రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులకు ఆహ్వానాలు పంపినట్లు తెలుస్తోంది. టాలీవుడ్ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని అంచనా ఉండటంతో ఈ రిసెప్షన్‌పై కూడా భారీ ఆసక్తి నెలకొంది. విజయ్ దేవరకొండఉరష్మిక ప్రేమకథ 2018లో వచ్చిన 'గీత గోవిందం' షూటింగ్ సమయంలో మొదలైందని సినీ వర్గాల్లో చాలాకాలంగా చర్చ జరుగుతోంది. ఆ తర్వాత 'డియర్ కామ్రేడ్'తో వారి అనుబంధం మరింత బలపడింది. ఎన్నో ఊహాగానాల తర్వాత ఇప్పుడు ఈ జంట పెళ్లి పీటలెక్కడం సినీ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jaganannna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com